ఎన్నాళ్లో... వేచిన ఉదయం ... ఈ నాడే ... ఎదురౌతుంటే ..

ఎన్నాళ్లో వేచిన ఉదయం ఈ నాడే ఎదురౌతుంటే

ఇన్ని నాళ్ళు దాచిన హృదయం ఎగసి ఎగసి పోతుంటే ... ఇంకా తెలవారదేమి ఈ చీకటి విడి పోదేమి ...

ఇంకా తెలవారదేమి ఈ చీకటి విడిపోదేమి ...

మంచిని పెంచిన మనిషిని ఏ వంచన ఏమి చేయదని ||2||

నీతికి నిలబడువానికి ఏ నాటికి ఓటమి లేదని .. ||2||

నే చదివిన జీవిత పాఠం నీకే నేర్పాలని వస్తే ...

ఇంకా తెలవారదేమి ఈ చీకటి విడి పోదేమి ... ఇంకా తెలవారదేమి ఈ చీకటి విడిపోదేమి .

నాగులు తిరిగే కొనలో ఏ న్యాయం పనికిరాదని ||2||

కత్తిని విసిరే వానిని ఆ కత్తి తోనె గెలవాలని ... హు నేనెరిగిన చేదు నిజం నీతో చెప్పాలని వస్తే ...

ఇంకా తెలవారదేమి ఈ చీకటి విడి పోదేమి ... ఇంకా తెలవారదేమి ఈ చీకటి విడిపోదేమి ...

ఎన్నాళ్లో వేచిన ఉదయం ... ఈ నాడే ఎదురౌతుంటే ..

ఎన్నాళ్లో వేచిన ఉదయం ఈ నాడే ఎదురౌతుంటే

ఇన్ని నాళ్ళు దాచిన హృదయం ఎగసి ఎగసి పోతుంటే ...

ఇంకా తెలవారదేమి ఈ చీకటి విడి పోదేమి ...

ఇంకా తెలవారదేమి ఈ చీకటి విడిపోదేమి ...

www.telugulyrics.org



Contributed By: Sreenivas Tootika